ప్రజాజ్యోతి
ఆదివారం 03 మే 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

# ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

- శాఖల వారీగా సమస్యల పరిష్కారం.
- ప్రభుత్వ పథకాలపై పర్యవేక్షణ.
- అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా పకడ్బందీ చర్యలు.
- నియోజకవర్గస్థాయి సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ చిత్ర మిశ్రా.



**గంగాధర మే 02: (ప్రజా జ్యోతి):**

పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని.. అందులో భాగంగా శాఖల వారీగా సమస్యలు పరిష్కరిస్తూ అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని శనివారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా పేర్కొన్నారు. గంగాధర మండలం వెంకటయ్యపల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం స్థాయి సమావేశం నిర్వహించారు. 2

## త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మారం,మే2(ప్రజా జ్యోతి న్యూస్):**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవంలో శనివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి ఘన స్వాగతం పలికారు.అనంతరం మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అంశం చర్చకు వచ్చినట్లు తెలిపారు.త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారని పేర్కొన్నారు.అలాగే కోరిన కోరికలు తీర్చే శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మంత్రి స్పష్టం చేశారు.2011-12లో ఖిలావనపర్తి గ్రామంలో థర్మల్ పవర్ స్టేషన్,సోలార్ ప్లాంట్ ఏర్పాటు ప్రయత్నాలను 2



## సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో

# పెద్దపెల్లి జిల్లా ముందంజ

### ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

- మే 6న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత వినియోగించుకోవాలి
- రాష్ట్రంలో అగ్రస్థానంలో పెద్దపల్లి ఆసుపత్రి
- రైతులు పంట మార్పుపై దృష్టి పెట్టాలి*

**పెద్దపల్లి, ప్రతినిధి మే 02 ప్రజా జ్యోతి;**

సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో పెద్దపెల్లి జిల్లా ముందంజలో ఉందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు తెలిపారు పెద్దపల్లి మండలంలోని బందంపల్లి స్వరూప గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రామ్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా *ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,* ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో పూర్తి స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచి 4 అవార్డులు సాధించిందని, ఓపీ సంఖ్య 280 నుండి 900కు, ప్రసవాలు 40 నుండి 250కు పెరిగినట్లు పేర్కొన్నారు. కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఎంఆర్ స్కాన్, సీటీ స్కాన్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సేవలు ఉచితంగా అందిస్తున్నామని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చయ్యే చికిత్సను ఇక్కడ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇతర ప్రాంతాల ప్రజలు కూడా పెద్దపల్లి ఆసుపత్రికి వస్తున్నారని చెప్పారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రం, డయాలసిస్, కార్డియాలజీ, 2డి ఎకో వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

2

## చెరువుల నుండి మట్టి రవాణాపై కట్టుదిట్టమైన నియంత్రణలు

### లెక్టర్ శ్రీ హర్ష

- ప్రతి వాహనానికి ఫోటోగ్రఫీ, రసీదు తప్పనిసరి
- అధిక లోడుతో రవాణా నిషేధం – అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు
- మానేరువాగు పరిధిలో ఇసుక తవ్వకాలకు అనుమతి లేదు*

**పెద్దపల్లి, ప్రతినిధి మే 02 ప్రజా జ్యోతి;**

జిల్లాలో ఇటుక బట్టీలకు చెరువుల నుండి మట్టి (గ్రావెల్) రవాణాపై కట్టుదిట్టమైన నియంత్రణలతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.నివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మట్టి (గ్రావెల్) 2



## కరీంనగర్ అభివృద్ధి ప్రధాన ధ్యేయం..

**కరీంనగర్ బ్యూరో, మే 2( ప్రజాజ్యోతి )**

కరీంనగర్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు.కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 2

## కరీంనగర్ అభివృద్ధి ప్రధాన ధ్యేయం..

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు .. తమ శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, మేయర్ కొలగాని శ్రీనివాస్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ సుడా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పేదలు సంక్షేమ పథకాలను వినియోగించు కోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను వారంతా కలిసి సందర్శించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో కరీంనగర్ నియోజకవర్గ స్థాయి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సబిత మాట్లాడుతూ . ప్రజలకు ఏ విధమైన లబ్ధి చేకూరుతుందో వివరించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు చేపట్టిన తరువాత వచ్చిన స్టాటిటిక్స్ రిపోర్ట్, డెవలప్మెంట్ గురుంచి చెప్పారు. కార్యక్రమం చివర్లో ఆరఫాన్ పిల్లలకు అరఫాన్ సిర్టిఫికెట్ , బ్యాంకు అకౌంట్, ఆధార్ కార్డ్స్, హెల్త్ కార్డ్స్ అందజేశారు .ట్రాన్స్ జెండర్స్ కి ఈ ఆర్ ఎస్ క్రింద 75,000 రూపాయలు చెక్ పంపిణీ చేశారు . ఆడిటోరియం బయట ఏర్పాటుచేసిన స్టాల్స్ ని మున్సిపల్ కమిషనర్ మేయర్ ప్రజా ప్రతినిధులు సందర్శించారు.



## చెరువుల నుండి మట్టి రవాణాపై కట్టుదిట్టమైన నియంత్రణలు

(మొదటి పేజీ తరువాయి)

, ఇసుక రవాణాపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.*జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* నీటి మట్టం తక్కువగా ఉన్న చెరువుల నుండి మట్టి తవ్వకాలకు గత సంవత్సరం సెస్ వసూలు చేసి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఇదే విధానాన్ని ఈ సంవత్సరం కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ప్రస్తుతం కొదురుపాక చెరువు, రాయకుంట చెరువు, ముత్తారం చెరువుల నుండి మట్టి రవాణా కోసం 15 ఇటుక బట్టీలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ప్రారంభ దశలో ఈ మూడు చెరువులకు మాత్రమే అనుమతులు ఇస్తామని స్పష్టం చేశారు. నీరు లేని చెరువులను మాత్రమే మట్టి తవ్వకాలకు పరిగణనలోకి తీసుకుని, సాగునీటి శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్ఓసీలు మంజూరు చేయాలని ఆదేశించారు.మట్టి రవాణాపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వాహన రవాణాను ఫోటోగ్రఫీ చేయాలని, ప్రతి వాహనానికి రసీదు జారీ చేయాలని తెలిపారు. వాహనాలు అధిక లోడుతో రవాణా చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ మట్టి, ఇసుక తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మానేరువాగు పరిధిలో పెద్దపల్లి వైపు ఎలాంటి ఇసుక తవ్వకాలకు అనుమతులు లేవని, కరీంనగర్ వైపు జరుగుతున్న తవ్వకాల నేపథ్యంలో అక్కడి జేసీబీలు పెద్దపల్లి వైపు రాకుండా కఠినంగా హెచ్చరించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జేసీబీలను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు.ఈ అంశంపై జేసీబీ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో గనుల శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్డీఓలు సురేష్, బి. గంగయ్య పాల్గొన్నారు.



# సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో పెద్దపెల్లి జిల్లా ముందంజ

(మొదటి పేజీ తరువాయి)



మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, వడ్డీరహిత రుణాలు, వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి కోతలు లేకుండా 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.రైతులు పంట మార్పుపై దృష్టి పెట్టాలని, వరి, మొక్కజొన్నలతో పాటు ఇతర పంటలను కూడా పండించాలని సూచించారు. మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం రైతులకు మద్దతు ఇస్తోందని తెలిపారు.*జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ* ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజల నుండి ఫీడ్బ్యాక్ సేకరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వచ్చిన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రతి సోమవారం పురోగతికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు.మే 6న వెంకట పద్మ ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు, సుమారు 100 కంపెనీలు పాల్గొని 2 వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. వేడి తీవ్రత కారణంగా హమాలి సమస్యలు ఉన్నప్పటికీ రైతులు సహకరించాలని, నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు.డీజిల్, పెట్రోల్ కొరతపై వస్తున్న వదంతులు అసత్యమని, జిల్లాలో తగినంత నిల్వలు ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజూ స్టాక్లను పర్యవేక్షిస్తూ, ప్రతి పెట్రోల్ బంక్పై నిఘా ఉంచినట్లు చెప్పారు. ప్రజలు అవసరానికి సరిపడా మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నానయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్, ఆర్డీఓ బి. గంగయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)



ఈ సమావేశానికి డిసిసి అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్, నియోజకవర్గ స్థాయి క్లస్టర్ ఆఫీసర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ మహేశ్వర్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ చిత్ర మిశ్రా మాట్లాడుతూ... స్త్రీ శిశు సంక్షేమం, స్థానిక సంస్థలు, ఇందిరమ్మ ఇల్లు, ప్రజావాణి సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అధికారులంతా సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రభుత్వ పథకాలు పొందిన, పొందుతున్న లబ్ధిదారుల వివరాలు వివరించారు. రైతు బీమా, కళ్యాణి లక్ష్మి, రైతు భరోసా, మహాలక్ష్మి, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, చేయూత పెన్షన్లు , అంగన్వాడి కేంద్రాల సేవలు, ఆయిల్ ఫామ్ సాగు వివరాలు వివరించారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు, గృహలక్ష్మి, అర్హులకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీ, తదితర పథకాలు.. త్వరలో ప్రవేశ పెట్టే పథకాలను వివరించారు. గత ప్రభుత్వం వరి వేసుకుంటే ఉరేనని చెప్పిందని.. సన్న రకాలకు 500 బోనస్ ఇస్తూ రైతులకు అండగా ఉంటున్నామని వివరించారు. దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని.. విద్యారంగాన్ని తీర్చిదిద్దేందుకు నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి జేఎన్టీయూ ఇస్తే.. నేడు మరిన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.

**పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే సత్యం**

నియోజకవర్గంలోని ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల పాదాలు కడుగుతానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తయితే చొప్పదండితోపాటు వేములవాడ నియోజకవర్గాలకు సాగునీటి కష్టాలు తప్పుతాయన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు భూసేకరణకు 23.5 కోట్లు మంజూరు చేశారని.. మరో 20 కోట్లు త్వరలో విడుదల అవుతాయని పేర్కొన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా పాలన చేస్తున్నట్లు వివరించారు చొప్పదండి ప్రజలు మాకు దేవుళ్లతో సమానమని నన్ను గెలిపించినందుకు చివరి రక్తపు బొట్టు వరకు ప్రజాసేవ చేస్తానని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది రావద్దనీ ఎమ్మెల్యే సత్యం కలెక్టర్కు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని.. వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్, ఇతర అధికారులను కోరారు. క్షేత్రస్థాయిలో కేంద్రాలను తనిఖీ చేసి వాస్తవాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. తాను కూడా కేంద్రాలను తనిఖీ చేస్తానని.. గత ప్రభుత్వంలో మాదిరి ఇష్టానుసారం తూకంలో కోతలు విధించొద్దని ఆదేశించారు.

***సర్పంచులు ఊరి అభివృద్ధి పై దృష్టి సారించండి.***

ఎన్నికల వరకే రాజకీయాలు చేయాలని.. ఎన్నికల తరువాత ఊరి అభివృద్ధి పై దృష్టి సారించాలని నూతన సర్పంచులకు సూచించారు.ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

(మొదటి పేజీ తరువాయి)

తాను జిల్లా పరిషత్ చైర్మన్గా ఉన్నప్పుడు అడ్డుకున్నానని, గ్రామంలో ఒక్క గజం స్థలం కూడా పోకుండా కాపాడానని అన్నారు.ఆలయానికి ప్రత్యేక రథం తయారు చేయించేందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఇప్పటికే ఆలయంలో డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ.15 లక్షలు విడుదల చేసినట్లు,మరో రూ. 10 లక్షలు విడుదల చేసి పనులు పూర్తిచేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పోలుదాసరి సంతోష్ మంత్రి అడ్లూరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. మంత్రి వెంట ఆలయ ఈవో కొస్నా కాంతారెడ్డి,మండల అధ్యక్షులు డిసిసి ప్రధాన కార్యదర్శి గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,ప్రదీప్ రెడ్డి,అంజన్న, తహసిల్దార్ దురశెట్టి శ్రీనివాస్, ఎంపీడీవో వి.సుమలత,వంశపారపర్యం అర్చకులు గరిమెళ్ళ రవి స్వామి, గరిమెళ్ళ శ్రీనివాస్ స్వామి, బండవరం గోపి స్వామి, గరిమెళ్ళ ప్రవీణ్ కుమార్ స్వామి,జి.విష్ణు స్వామి,జి.అక్షయ్ స్వామి, వివిధ గ్రామాల సర్పంచ్ లుపాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**తంగళ్ళపల్లి మే 2 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని సమ్మక్క సారలమ్మ దగ్గర వడ్లు కొనుగోలు కేంద్రంలో ఫిషరీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ ఆధ్వర్యంలో హమాలీ వాళ్ళకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపల్ రెడ్డి,దుబ్బాక శ్రీనివాస్,దాసరి నరేందర్,కోల అనిల్,సత్తు తిరుపతి పాల్గొన్నారు.



# రామానుజాపురం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**గంభీరావుపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండలం, మల్లారెడ్డిపేట రైతు వేదిక పరిధిలో శనివారం రోజున "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు - అన్నదాతల అవగాహన కార్యక్రమం" విజయవంతంగా నిర్వహించబడింది. అన్నదాతల అభివృద్ధి కార్యక్రమం (ఏప్రిల్ 27 - మే 23, 2026)లో భాగంగా జరిగింది.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. ఆర్. సతీష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు డా. సుధా రాణి, టీచింగ్ అసోసియేట్ గారు రైతులకు పంటల సమగ్ర నిర్వహణ, తక్కువ యూరియా వినియోగం, నేల ఆరోగ్యం పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ వరి పంటలో అందుబాటులో ఉన్న వివిధ రకాల వంగడాలు మరియు ప్రభుత్వ సబ్సిడీలపై రైతులకు అవగాహన కల్పించారు.ఆయిల్ పామ్ క్లస్టర్ ఇంచార్జ్ డి. హరీష్ ఆయిల్ పామ్ సాగు పద్ధతులు, నిర్వహణ మరియు రైతులు ఆయిల్ పామ్ సాగును విస్తరించి తమ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) బి. ప్రవీణ్ వివిధ ప్రభుత్వ పథకాల అమలు విధానం, సబ్సిడీల వివరాలు మరియు రైతులు పొందే ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిహెచ్. మహేష్, ఉప సర్పంచ్ ఎం. బాబు, సుమారు 55 మంది రైతులు హాజరై చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు కార్యక్రమంపై సానుకూలంగా స్పందించి, వ్యవసాయ అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జాన్ విశాల్ రాజు మరియు ఎం.డి. రిజ్వాన్ ఇబ్రహీం, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు ఉదార విరాళం



**ముస్తాబాద్, మే 2** శనివారం రోజు అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు జలగం పద్మ రామారావు మరియు వారి కుమారుడు జలగం సంధ్య మనోహర్ రావు విలువైన సహాయం అందించారు. ఫౌండేషన్ అవసరాల కోసం 50 ప్లేట్లు, 50 గ్లాసులు అందజేశారు. అంతేకాకుండా, ప్రతి నెల ₹ 2000 రూపాయలు విరాళంగా అందిస్తానని హామీ ఇచ్చారు.వారి ఈ సేవా భావం ప్రశంసనీయం. సమాజ సేవలో భాగస్వామ్యం అవుతూ ఫౌండేషన్ కార్యకలాపాలకు తోడ్పడుతున్న వారికి అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.



## ఘనంగా శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం

**గంభీరావుపేట మే 02 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవ సేవా మహోత్సవం శనివారం రోజునఘనంగానిర్వహించారు. తొమ్మిది రోజులపాటు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని రథోత్సవం పై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో రథోత్సవ సేవా మహోత్సవంలో పాల్గొని స్వామివారికిమంగళహారతులు కట్న కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి, తో పాటు గంభీరావుపేట ఎస్సై పి. అనిల్ కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాద్ తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ నాగపురి బాలరాజ్ గౌడ్, తో పాటు పలువురు వార్డు సభ్యులు నాయకులు గ్రామస్తులు మరియుగ్రామంలో పలు దుకాణాలు వెలసి జాతర సందడి నెలకొంది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## క్రికెట్ జట్టుకు జెర్సీలు, క్రికెట్ బ్యాట్ లు పంపిణీ



**చొప్పదండి, మే 2( ప్రజాజ్యోతి):** చొప్పదండి పట్టణంలో నిర్వహిస్తున్న చొప్పదండి ప్రీమియర్ లీగ్ సీజన్ 5 పోటీల సందర్భంగా శనివారం 13వ వార్డు డిఫెండింగ్ ఛాంపియన్ క్రికెట్ జట్టు ఆటగాళ్లకు కౌన్సిలర్ జిట్టా మంగాకుమార్ ఆధ్వర్యంలో నూతన జెర్సీలు ,క్రికెట్ బ్యాట్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 13వ వార్డు కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్ మాట్లాడుతూ, గత ఏడాది నిర్వహించిన సిపిఎల్ - సీజన్ 4లో 13వ వార్డు జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచిందని గుర్తు చేశారు. అదే విజయ పరంపరను ఈ ఏడాది కూడా కొనసాగించాలని, డిఫెండింగ్ ఛాంపియన్స్‌గా క్రీడా స్ఫూర్తితో ఆడుతూ మరోసారి టైటిల్ సాధించాలని ఆటగాళ్లకు పిలుపునిచ్చారు.కౌన్సిలర్ లు రాజన్నల రాజు , 3వ వార్డు కౌన్సిలర్ చిల్ల అర్చనశ్రావణ్ కుమార్ జట్టు సభ్యులు, స్థానిక క్రీడాభిమానులు పాల్గొన్నారు. కాగా కొత్త జెర్సీలు ధరించిన ఆటగాళ్లు ఈ సీజన్‌లో కూడా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.



### మండల తెలంగాణ రాష్ట్ర సేన ఆధ్వర్యంలో

## పదవ తరగతి విద్యార్థులకు సన్మానం

**ఎల్లారెడ్డిపేట మే 2 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం రోజున ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్ర సేన ఆధ్వర్యంలో మండలంలోని పదవ తరగతి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహించారు .నారాయణపూర్ గ్రామానికి చెందిన సూర్య స్నేహలత 572 /600 మార్కులతో ప్రథమ స్థానం నిలువగా వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాల చెందిన విద్యార్థి కే శ్రీకాంత్ 569 /600మార్కులతో ద్వితీయ స్థానం నిలిచారు .అలాగే బండా లింగంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎం దీప్తి 567/600 తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు టీఆర్ఎస్ జిల్లా నాయకులు వరద సతీష్ కుమార్ కదిరే భాస్కర్ గౌడు ఆధ్వర్యంలో ప్రతాప ద్వితీయ తృతీయ స్థానాల సాధించిన విద్యార్థి విద్యార్థి విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహించారు. శాలువాతో సన్మానించి మెమొంటోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి కృష్ణహరి మాట్లాడుతూ విద్యార్థులను ఎదగటానికి మొదటి మెట్టుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖరు స్వామి గౌడ్, కదిర శ్రీనివాస్ గౌడ్ ఆంజనేయులు జి కృష్ణ హరే ,భాస్కరు ,మద్దిల శ్రీనివాస్ రెడ్డి ,బాయికాడ అంజనేయులు, అశోక్ కుమార్ , దేవరాజులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కూతురు జన్మదిన సందర్భంగా రస్నా పంపిణీ



**చొప్పదండి, మే 2 (ప్రజాజ్యోతి):** చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం కూతురు రిషిక శ్రీ జన్మదినం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో చల్లటి రస్నా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల వివాహానికి అండగా చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు

**ముస్తాబాద్, మే 2 ( ప్రజా జ్యోతి):** శనివారం రోజు పోతుగల్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం వంగపల్లి స్రవంతి - బాలకిషన్ దంపతుల వివాహానికి శ్రీ చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు పుస్తె మట్టెలు అందజేశారు.ఈ సందర్భంగా మాధవి వెంకటేశ్వరరావు సేవలను గ్రామస్తులు ప్రశంసించారు. అలాగే గ్రామపంచాయతీ సిబ్బందికి, ఆశ వర్కర్లకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది.ప్రతి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడంలోనూ, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి తోడుగా నిలవడంలోనూ ఆమె చూపుతున్న సేవా భావం అభినందనీయం. సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ నిరంతరం సహాయం అందిస్తున్నందుకు ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ రావు , గూడెం గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్ , ఉప సర్పంచ్ దగ్గు భవిత-నవీన్ , మాజీ ప్రజాప్రతినిధులు చిట్టినేని శ్రీనివాసరావు , లక్ష్మీపతి , వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్‌లో అగ్నిమాపక కేంద్రం లేక ప్రజల ఆందోళన



**రాయికల్, మే 02 (ప్రజా జ్యోతి)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న 32 గ్రామాలకు ఎటువంటి ఫైర్ సర్వీస్ అందుబాటులో లేకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.

**అగ్ని ప్రమాదాల సమయంలో ఆలస్యం...**

ప్రస్తుతం వేసవికాలం కావడంతో అగ్ని ప్రమాదాల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రాయికల్ మండలంలోని ఏ గ్రామంలోనైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే, నుంచి ఫైర్ ఇంజన్ రావాల్సిన పరిస్థితి ఉంది. ఇటీవల రామాజీపేట గ్రామంలో అగ్నిప్రమాధం సంభవించి కొంతమేర నష్టం జరిగింది.

**నష్టం పెరుగుతున్న ఘటనలు...**

ఈ ఆలస్యం కారణంగా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు భారీ ఆస్తి నష్టం జరుగుతోంది. కొన్నిసార్లు ప్రాణ నష్టానికి కూడా కారణమవుతోంది. సమయానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకోలేకపోవడం ప్రజలలో భయం పెంచుతోంది.

**పూర్తి కాలేని హామీలు...**

గతంలో రాయికల్ మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు వచ్చినప్పటికీ అవి అమలులోకి రాలేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య ఇప్పటికీ ఉంది

**తక్షణ చర్యలు కోరుతున్న ప్రజలు...**

ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి రాయికల్ మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువ...**
**పేరు. సంగ మోహన్ యాదవ్**

"మా గ్రామం రామాజీపేట రాయికల్ మండలానికి దూరంగా ఉంది. వేసవి కాలంలో చిన్న చిమ్ము కూడా పెద్ద అగ్ని ప్రమాదంగా మారే పరిస్థితి ఉంటుంది. ఆలోపు పంటలు, గడ్డి కట్టలు పూర్తిగా కాలిపోతున్నాయి. మాకు తక్షణ సహాయం అందాలంటే రాయికల్‌లోనే అగ్నిమాపక కేంద్రం తప్పనిసరిగా ఉండాలి. అధికారులు వెంటనే స్పందించాలి."



సామల్ల సతీష్



సంగ మోహన్

**అత్యవసర సమయంలో ఇబ్బందిగా ఉంది...**
**పేరు. సామల్ల సతీష్ (బిజెపి నాయకులు)**

"రాయికల్ మండలంలో 32 గ్రామాలు ఉండి కూడా ఫైర్ స్టేషన్ లేకపోవడం చాలా దురదృష్టకరం. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా సమయానికి స్పందించలేకపోతున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని రాయికల్‌లో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి."

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి



**ముస్తాబాద్, మే 2( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను వరుసగా పెంచడాన్ని మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండించారు. మూడు నెలల వ్యవధిలో మూడుసార్లు గ్యాస్ ధరలను పెంచడం ప్రజలపై, ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారులపై తీవ్ర భారం మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. “ఇది పేదల పార్టీనా లేక ధనవంతుల పార్టీనా?” అని ప్రశ్నిస్తూ తెలంగాణ ప్రజలు ఈ విషయాన్ని గంభీరంగా ఆలోచించాలని సూచించారు.మార్చి 7న ₹115, ఏప్రిల్ 1న ₹215, మే 1న ₹993 పెంపుతో ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర మార్కెట్లో ₹3315 వరకు చేరిందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని దేశానికి తీసుకువస్తామని ఇచ్చిన హామీపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతూ, పదేళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పటికీ ఆ హామీ ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం చిన్న వ్యాపారాలను లక్ష్యంగా చేసుకుని విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు.ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాక ధరలు పెంచడం ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని స్పష్టంగా చూపుతోందని పేర్కొంటూ, వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.



## ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

**మంథని, మే 02 (ప్రజాజ్యోతి):** మంథని మండలం కన్నాల జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.గత రెండు సంవత్సరాలుగా 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నందుకు, పాఠశాల ఉపాధ్యాయులు చేస్తున్న కృషి చాలా గొప్పది అన్నారు.ఈ సంవత్సరం మంథని మండలం లో జిల్లా పరిషత్ పాఠశాల లో రెండవ టాపర్ గా నిలిచి 545 మార్కులు సాధించి కన్నాల జడ్పీహెచ్ఎస్ లో మొదటి స్థానం లో నిలిచిన తస్మీరా ను శాలువాతో సన్మానించి 500 లకు పైన మార్కులు సాధించిన శ్రీవన్, రాంచరణ్, అభిరుద్, వర్షిత్, అంజలి, అలీషా లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కానుగంటి శ్రీనివాస్, వార్డ్ సభ్యురాలు కీర్తన, పేరెంట్స్ పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి సీసీ కెమెరాలు వితరణ

### స్థానిక ఎస్సై రూలర్ సీఐ చేతుల మీదుగా ప్రారంభం



**ఇల్లంతకుంట, మే 2(ప్రజా-జ్యోతి )**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహీమ్ ఖాన్ పేట గ్రామా ఆమ్లెట్ ఎర్ర నర్సుపల్లె పెద్దమ్మ గుడికి ఉప సర్పంచ్ గడ్డమీద పద్మ 25వేల రూపాయల సీసీ కెమెరాల సామాగ్రిని ముదిరాజ్ సంఘం సభ్యులకు వితరణ చేయడం జరిగింది, ఉప సర్పంచ్ పద్మ ఆహ్వానం మేరకు సిరిసిల్ల రూలర్ సీఐ నాగేశ్వర రావు ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ పెద్దమ్మతల్లి ఆలయంలో సీసీ కెమెరాలు ప్రారంభించారు, ఈ సందర్భంగా రూలర్ సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలోని యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా బాగా చదివి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని, తల్లితండ్రులు కూడా పిల్లల్ని పరీక్షించాలని తెలిపాడు, ఎస్సై అశోక్ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర చాలా కీలకమని తెలిపాడు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కమటం లావణ్య రాములు, ఉప సర్పంచ్ గడ్డమీది పద్మ, బత్తిని మల్లయ్య, కూన రవి, కంకటి ప్రభాకర్, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షుడు కు సన్మానం



**వేములవాడ,మే,2:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలో శనివారం రోజున మున్నూరు కాపు పటేల్ సంఘం సమావేశం నందు పటేల్ సంఘ అధ్యక్షుడు మరియు కార్యవర్గం నూతనంగా టి డబ్ల్యూ జి ఎఫ్ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన బొప్ప బిక్షపతి ఘనంగా సన్మానించారు ప్రజలకు నిష్పక్షపాతంగా సమస్యలపై వార్తలు రాసే జర్నలిస్టులు సమాజానికి ఎంతో అవసరం అని అధ్యక్షులు సారా శ్రీనివాస్ పటేల్ అన్నారు రాజ్యాంగంలో నాలుగో భాగమైన జర్నలిజం అధ్యక్షులు కావడం నిష్పక్షపాతం గా వ్యవహరించడం సవాల్ తో కూడుకున్న పని అని పటేల్ సంఘం మాజీ అధ్యక్షులు మల్లేశం పటేల్ అన్నారు జర్నలిస్టులు ప్రజలలో అవగాహన పెంపొందించి ప్రజలకు మేలు జరిగే వాళ్లకు న్యాయపరమైన హక్కులకు సంబంధించి వార్తలు రాసి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలని జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు పటేల్ సంగం ఉపాధ్యక్షులు సోమినేని బాలు పటేల్ అన్నారు సంఘం ప్రధాన కార్యదర్శి చెక్క దేవయ్య పటేల్ మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటిని సాధించడానికి సఫలం కావాలని కోరారు పటేల్ సంఘం ఉపాధ్యక్షుడు గోలి తిరుపతి పటేల్ మాట్లాడుతూ జర్నలిజం కత్తిమీద స్వాము వంటిదని దానిని జాగ్రత్తగా నిర్వహించుకుంటూ సమాజంలో మంచి పేరు పొందాలని అన్నారు ఈరోజు పటేల్ సంఘం మా బుచ్చన్నకుసన్మానం చేయడం సంతోషంగా ఉందనిఅన్నారు జర్నలిస్టు బొప్ప బిక్షపతి మాట్లాడుతూ నేను 25 సంవత్సరాలుగా మీ అందరికీ సుపరిచితుడను వృత్తిపరంగా ఆర్ఎంపీ డాక్టర్ నైనా ప్రజల సేవ చేయుటకు ముందు ఉంటానని నా వంతు సాయం ఏది అవసరమున్న చేస్తానని పటేల్ సంఘముకు హామీ ఇచ్చినాడు

## ఎంబీఏ విద్యార్థుల స్మార్ట్ ఫెస్ట్



**పెద్దపల్లి ప్రతినిధి మే 2 ప్రజా జ్యోతి;** మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల లో ఎంబీఏ విద్యార్థులు స్మార్ట్ ఫెస్ట్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఉత్తమ సేవ బహుమతిగా సదాశివ ఫౌండేషన్ నిర్వహకులు భీష్మాచారి గారిని ఎంపిక చేశారు మరియు ఉత్తమ మహిళ ఎంటర్ప్రెనియర్ గా అఖిలా రెడ్డి గారిని ఎంపిక చేయడం జరిగింది. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులు ప్రతి ఏటా స్మార్ట్ ఫెస్ట్ అనే కాన్సెప్ట్ తో వారి యొక్క నైపుణ్యాల ప్రదర్శనకు వేదికగా ఇటువంటి మెగా ఈవెంట్ ను నిర్వహించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు విద్యతోపాటు వివిధ రకాల సమాజ సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించ నిమిత్తం బహుమతులకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్ అధికారి పి.పవన్ కుమార్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగిరెద్దుల గూడెంలో కొన సాగుతున్న సమ్మర్ క్యాంప్.



**వేములవాడ,మే,2:ప్రజాజ్యోతి.**చందుర్థి మండలం సనుగుల లోని గంగిరెద్దుల గూడెం లోని పిల్లలకోసం ఏర్పాటు చేసిన సమ్మర్ క్యామ్ అహ్లాదకరంగా కొనసాగుతుంది ఈ గూడెం పిల్లలను దత్తత తీసుకుని బడి ఈడు పిల్లందరికి విద్యను అందించడానికి ప్రతి పిల్లవానికి నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిలు సబ్బులు అందించారు ఆటలు ఆడిస్తూ పాటలు పాడిస్తూ వినూతన కార్యక్రమాలతో పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి అన్నారు వారి వెంట ఎగోళం మాదవి నవ్య విద్యార్థులు ఉన్నారు.

## అంగన్ వాడి టీచర్లకు జీతాలివ్వలేని దుస్థితిలో ప్రభుత్వం



**ఇల్లంతకుంట మే 2(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్ వాడి టీచర్లకు జీతాలివ్వలేని దుస్థితిలో ఉందని, రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకనలో పేర్కొన్నారు.మార్చి,ఏఫ్రిల్ నెలలకు సంబంధించిన జీతాలు ఇవ్వలేదని జీతాలు లేక అంగన్ వాడి టీచర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అంగన్ వాడి టీచర్లకు 18000 జీతం ఇస్తామని హామీ ఇచ్చిందని కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇచ్చిన 13650 జీతాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. అసలు అంగన్ వాడి టీచర్లకు ఇవ్వాల్సిన జీతాలు ఎందుకు ఇవ్వడం లేదని, ప్రభుత్వం స్పందించి వెంటనే అంగన్ వాడి టీచర్ల ఖాతాల్లో జీతాలు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు



## హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ.

**రాయికల్, మే 02 (ప్రజా జ్యోతి)** హిందూ సమ్మేళన సమితి ఇటిక్యాల శాఖ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కరపత్రం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, విడిసి చైర్మన్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, హిందూబంధువులు, ప్రజలు, హిందూ సమ్మేళన సమితి బాధ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటిక్యాల గడి ఆవరణలో మే5 మంగళవారం సాయంత్రం 06.00 గంటల నుండి రాత్రి 09.00 గంటల వరకు ఆధ్యాత్మిక మహోత్సవం కార్యక్రమం జరుతున్నట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ జగన్నాథ విష్ణువర్ధనాచార్యులు ఉభయ వేదాంత పండితులు గారిచే అనుగ్రహ భాషణం ఉంటుందని, ప్రధాన వక్త డాక్టర్ సాయిమధూకర్ జిల్లా సహకార్యవాహ్ బౌద్ధిక్ వుంటుందని అన్నారు. వచ్చే మంగళవారం రోజున అందరు తమ తమ ఇండ్లలో అలుకుచల్లుకుని మహిళలు మంగళహారతులతో రావాలని అన్నారు.

## పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం



**ఎండపల్లి, మే 2, ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ,శనివారం రోజున శాలువాతో సత్కరించి అభినందించారు. మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన దర్శనాల అనుప్రియ, ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి అత్యంత ప్రతిభ కనబరిచారు, అలాగే అదే గ్రామానికి చెందిన ఎ,కమల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొండాపూర్లో చదివి 600 మార్కులకు గాను 501 సాధించి ప్రతిభ కనబరిచారు, ఈ సందర్భంగా అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులతో కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా రాణించడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,ఉపసర్పంచ్, విజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నే జితేందర్ వార్డు సభ్యులు రామ్ రెడ్డి రాజు కుమార్ శ్రీనివాస్ హరి ప్రసాద్ మహేందర్ ఉపాధి హామీ సహాయకులు శ్రీనివాస్,తదితరులు ఉన్నారు,

# చొప్పదండి అభివృద్ధికి చివరి వరకు కృషి

- మండలాల వారీగా త్వరలో సమీక్షలు
- మిల్లర్ల అక్రమాలపై కఠిన చర్యలు
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కొడిమ్యాల,మే 02,(ప్రజాజ్యోతి):** చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో చివరి వరకు పని చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. శనివారం మండలం పూడూరు గ్రామ సమీపంలోని ఎల్కే గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో మండలాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.. అధికారులు గ్రామ సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రానున్న రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఆర్డీవో, ఎమ్మార్వో స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులను ఇబ్బంది పెట్టే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అశ్విని తానాజీ వాకడే, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, చైర్మన్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**ఎండపల్లి, మే 2, ప్రజా జ్యోతి**మండలంలోని గుల్లకోట రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొలాస పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి స్పందన బట్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, పచ్చిరొట్ట పంటల సాగు, నేల ఆరోగ్యం ,పంట సాగు నీటి యాజమాన్యం, మార్కెట్లో గిరాకీ ఉన్న సన్న వరి రకాలు పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.హెచ్ ఈ డి వంశీ కృష్ణ ఉద్యాన పంటలోని సబ్సిడీలు, పసుపు, పండ్లతోటలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె. మహేష్ , పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారిని లావణ్య,గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, చర్లపల్లి గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి వివిద గ్రామాల ప్రజా ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు సన్మాన కార్యక్రమం

**వేములవాడ,మే,2: ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో పదవ తరగతి విద్యార్థులు 555 మార్కులు సాధించినందున పది మంది అమ్మాయిలకు 18 మంది అబ్బాయిలకు రూరల్ హెడ్ కానిస్టేబుల్ బాల్ నర్సయ్య మరియు నూకల మర్రి గ్రామ ప్రజల సహకారంతో కలిసి 10వ తరగతి విద్యార్థులకు శాలువాలతో ఘన సన్మానం చేశారు అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి కూడా మంచిగా చదువుకొని అందరూ మంచి మార్కులు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థులకు ఘన సన్మానం మనం చేశారు



## కొత్తపల్లి వేణుగోపాల స్వామి రథోత్సవం

**గంభీరావుపేట మే 2 ( ప్రజా జ్యోతి);**గంభీరావుపేట మండలం కొత్తపల్లి వేణుగోపాల స్వామివారి రథోత్సవం లో శనివారం రోజున బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యం లో చైర్మెన్ నాగపురి శ్రీనివాస్ గౌడ్,సభ్యులు పర్స హన్మాండ్లు ను శాలువాతో సత్కరించారు, అనంతరం పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం కలిగిన వేణుగోపాల స్వామినీ చిన్నప్పటి నుండి దర్శించుకుంటున్నానని ఈ రోజు ప్రత్యేకంగా దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు, ప్రజలు సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని రైతులకు పాడి పంటలు సంవృద్ధిగా పండాలని మనస్పూర్తి గా కోరుకున్నానని పర్ష హన్మాండ్లు అన్నారు.

## మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి



**జమ్మికుంట, మే2 ( ప్రజా-జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన కమిషనర్ ల బదిలలో శనివారం నూతనంగా బదిలీపై వచ్చిన గుట్టల మల్లికార్జున స్వామి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, జె.ఏ.ఓ రాజశేఖర్ రెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, టిపిబివో దీపిక, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్ లతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈతవనాన్ని పరిశీలించిన అబ్కారీ అధికారులు



**కథలాపూర్, మే 2(ప్రజాజ్యోతి):** మండలంలోని అంబారిపేట గ్రామ శివారులో శుక్రవారం ఈత వనం అగ్నిప్రమాదానికి గురైంది. గుర్తు తెలియని కారణాలతో చెలరేగిన మంటలతో ఎకరాల కొద్దీ ఈత చెట్లు, పొదలు దగ్ధమయ్యాయి. వేసవి ఎండలు, గాలుల ప్రభావంతో మంటలు వేగంగా వ్యాపించి వనం మొత్తం బూడిదమయంగా మారింది. సమాచారం అందుకున్న అబ్కారీ అధికారులు శనివారం ఘటన స్థలానికి చేరుకుని కాలిపోయిన ఈత చెట్లను పరిశీలించి స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. మంటల కారణంగా ఈత చెట్లు పూర్తిగా దెబ్బతినడంతో గౌడ సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని గౌడ కులస్థులు కోరుతున్నారు.

## కొడిమ్యాలలో ప్రత్యేక తనిఖీలు





**కొడిమ్యాల, మే 02,(ప్రజాజ్యోతి):**ప్రజా భద్రత దృష్ట్యా జగిత్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో బాంబ్ డిటెక్షన్, డాగ్ స్క్వాడ్ బృందాలు గ్రామాన్ని సందర్శించి విస్తృతంగా సోదాలు చేపట్టాయి.బస్టాండ్, అంగడి బజార్, దుకాణాలు, విగ్రహాల ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాలు తదితర ముఖ్య ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించారు. డాగ్ స్క్వాడ్ సహాయంతో అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించి, గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించారు.ప్రజా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడం ఈ తనిఖీల లక్ష్యమని పోలీసులు తెలిపారు. గంజాయి వంటి నిషేధిత పదార్థాల వినియోగం, సరఫరా గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.



## రి కొనుగోలు కేంద్రాల పరిశీలనలో కలెక్టర్

**కొడిమ్యాల, మే 02,(ప్రజాజ్యోతి):**మండలంలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగారాంతండా, కొడిమ్యాల, చెప్యాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శనివారం సందర్శించారు.కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. తేమ శాతం, కుప్పల సంఖ్య, ఇంకా రానున్న ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా డీఎస్ఓ జితేందర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వామి, తహసీల్దార్ నరేష్, డిప్యూటీ తహసీల్దార్, సర్పంచ్ వినోద్, ఏపీఎం మల్లేశం, సీసీలు విరాకుమార్, మరియా, వీఓఏలు రాజేశ్వరి, అన్నపూర్ణ, స్రవంతి, కొనుగోలు కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు పునఃప్రారంభం

**రాయికల్, మే 02 (ప్రజా జ్యోతి)**రాయికల్ మండలంలోని దావన్‌పల్లి వరకు ఆర్టీసీ బస్సు సేవలను శనివారం తిరిగి ప్రారంభించారు. గత ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన ఈ బస్సు సర్వీస్ పునఃప్రారంభం కావడంతో ప్రాంత ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. ఆర్టీసీ అధికారుల సహకారంతో ఈ బస్సు ప్రారంభించడం జరిగింది. ఈ బస్సు ప్రారంభంతో వస్తాపూర్, ధర్మాజీపేట, ధావన్‌పల్లి, కట్కాపూర్, కైరిగూడెం, హోలియా నాయక్ తండ, తాట్లవాయి గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, ఉద్యోగస్తులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు తెలిపారు. కట్కాపూర్ గ్రామంలో మహిళలు, గ్రామస్తులు కలిసి సర్పంచ్ ఎక్స్ ఎంపీపీ పడాల పూర్ణిమ తిరుపతి ఆధ్వర్యంలో బస్సుకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సు పునఃప్రారంభానికి కృషి చేసిన ఆర్టీసీ అధికారులకు పడాల పూర్ణిమ తిరుపతి మరియు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## భూమక్క మరణం పట్ల ఎమ్మెల్యే సానుభూతి

**రాయికల్, మే 02 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ప్రముఖ నాయకుడు బొంతల ఆది రెడ్డి తల్లి బొంతల భూమక్క ఇటీవల మరణించిన నేపథ్యంలో, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని ఆత్మీయంగా ఆదరించారు. ఈ కార్యక్రమంలో కోల శ్రీనివాస్ (మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు), గన్నె రాజిరెడ్డి (గ్రామ సర్పంచ్), అంజా గౌడ్, తిరుపతి గౌడ్ (మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు), మాజీ గ్రామ సర్పంచులు సిరిపురపు సత్తయ్య, తంగేళ్ల రమేష్, జానా స్వరూప, గోపి, నాయకులు వంగరి సురేష్, వెంకన్న, శరత్, షేకర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదంపై గాదె గుణసాగర్ దిగ్భ్రాంతి ఆరుగురు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి



**వీణవంక, మే 2 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై నిన్న సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఆరుగురు మృతి చెందడం పట్ల ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్, వీణవంక మండలం వాల్బపూర్ గ్రామానికి చెందిన గాదె గుణసాగర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఘటన అత్యంత విషాదకరమని పేర్కొంటూ, మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యం కలగాలని, మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఇలాంటి దుర్ఘటనలు మళ్లీ జరగకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సీఐ పులి వెంకట్‌కు ఘన సన్మానం




**ఇల్లందకుంట మే 2(ప్రజాజ్యోతి):** జమ్మికుంట రూరల్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ పులి వెంకట్‌కు ఘన సన్మానం నిర్వహించారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వచ్చిన ఆయనను శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రామారావు రాములవారి ముత్యాల తలంబ్రాలు అందజేసి, స్వామివారి మెమెంటోను బహుకరించారు. అనంతరం సీఐ పులి వెంకట్‌ను దేవస్థానాన్ని సందర్శించాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్, కిరణ్, గోపాల్ రెడ్డి, ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి రాకేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, యూత్ కాంగ్రెస్ నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి రాజీవ్ యువ వికాస్ పథకాల అమలెప్పుడు?

**కరీంనగర్ కలెక్టరేట్, మే 2 (ప్రజాజ్యోతి )**



రాష్ట్రంలో నిరుద్యోగ భృతి రాజీవ్ యువ వికాస్ పథకాలను రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి తిరుపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస్ పథకాలను అమలు చేసి అర్హులైన యువతను ఎంపిక ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాల ద్వారా స్వయం ఉపాధి కల్పిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వము నేటి వరకు ఆ పథకాలను అమలు చేయకుండా అర్హులైన వారిని ఎంపిక చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. 2025 జూన్ రెండున రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అధికారంలో రాకముందు అర్హులైన నిరుద్యోగ యువతకు 4016 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వము నిమ్మకు నేరుతున్నట్టు వివరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ ఎంపిక కొరకు ముందస్తు ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నోటిఫికేషన్లు కొరకు ఎదురు చూస్తే నేడు నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం వల్ల వారి ఆశలు నిర్వీర్యం అవుతున్నాయని మరియు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వముకు చిత్తశుద్ధి ఉంటేతక్షణమే నిరుద్యోగ భృతి రాజీవ్ యువ వికాస్ పథకము ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్



**వేములవాడ,మే,2:ప్రజాజ్యోతి.** మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. శనివారం రోజున వేములవాడ రూరల్ మండలం, మర్రిపల్లి గ్రామంలో... నిర్మాణంలో ఉన్న మర్రిపల్లి ప్రాజెకట్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,జిల్లా కలెక్టర్ గరిమ ఆగ్రవాల్ , నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి, క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా పెంచాలని అధికారులకు మరియు సంబంధిత కాంట్రాక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసి, రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు ఆనాడు 1737 కోట్లతో... శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కు అంకురార్పణ చేశారని అన్నారు.మర్రిపల్లి ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత కుడి, ఎడమ కాల్వల ద్వారా సుమారు 3,600 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మల్లారం, నాగయ్యపల్లి, పోచెట్టిపల్లి, కొనయపల్లి, కాశయ్యపల్లి, ఎదురు గట్ల, చెక్కపల్లి, అచ్చన్నపేట, వెంకటంపల్లి, బాలరాజపల్లి తదితర గ్రామాలకు ప్రత్యక్ష, పరోక్ష లాభాలు చేకూరుతాయని తెలిపారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు విప్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో... సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ,ప్రతి ఎకరానికి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. నంది మేడారం పంపుల ద్వారా నీటి సరఫరాను మరింత మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్, లచ్చపేట రిజర్వాయర్, ఎర్రచెరువు, పటేల్ చెరువుల అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేసి, రైతులకు నీరు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.మర్రిపల్లిలో రైతు వేదిక, గోదాముల నిర్మాణానికి భూమి కేటాయించి, నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.కాంట్రాక్టర్లు నాణ్యతతో కూడిన పనులు వేగంగా పూర్తి చేయాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజలు సహకరించాలని విప్ కోరారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూకు 65 మంది హాజరు



**రామగిరి, మే 02 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు కొరకు శనివారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు మొత్తం 95 మంది ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోగా 65 మంది హాజరైనట్లు ఎంపీడీఓ బద్రి.శైలజరాణి తెలిపారు. కేడీసీసీ సెంటినరీ కాలనీ మేనేజర్ ఎల్.గాంధీ నాయక్, యూబీఐ బేగంపేట్ మేనేజర్ ఈ.గోపిక్రిష్ణ, రత్నాపూర్ మేనేజర్ కె.మురళి, ఎస్బీఐ సెంటినరీ కాలనీ అసిస్టెంట్ మేనేజర్ కె.శ్రీకాంత్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అకౌంటెంట్ డి.నర్మద, కేడీసీసీ కమాన్‌పూర్ బ్యాంకు డీఈ ఎం.దిలీప్ కుమార్ లు పాల్గొనగా ఎంపీడీవో బద్రి.శైలజారాణి పర్యవేక్షించారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారిలో త్రీ వీలర్ కేటగిరిలో ప్యాసింజర్, ట్రాలీ ఆటోల కోసం అత్యధికంగా దరఖాస్తులు, సోలార్ ప్యానల్ పథకానికి ఒక్క దరఖాస్తు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఇంటర్వ్యూల ఆధారంగా అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి, బ్యాంకుల సహకారంతో రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధి సాధనకు దోహదపడేలా చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. అధికారులు ఎంపీఓ సమ్మిరెడ్డి, సూపరింటెండెంట్ ఉమేష్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణలు పాల్గొన్నారు.

## ఓసిపి-2 గనిలో సింగరేణి తల్లి విగ్రహావిష్కరణ



**రామగిరి, మే 02 (ప్రజాజ్యోతి) :** రామగుండం3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గని ఆవరణలో శనివారం రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం 'ఆర్జీ ఓసిపి2' పేరుతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించారు. విగ్రహం ఏర్పాటు, సెల్ఫీ పాయింట్ నిర్మాణంలో భాగస్వాములైన కందుల శంకరయ్య, ఆయన బృంద సభ్యులను జనరల్ మేనేజర్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంస్థ లక్ష్యాలను భద్రతతో సాధించడంలో ఉద్యోగుల సమిష్టి కృషి అవసరమని, ప్రతి ఉద్యోగి బాధ్యతగా పని చేయాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట.రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి..రామారావు, పిట్ సెక్రటరీలు సురేష్, రామిండ్ల.మనోహర్ తదితర అధికారులు, పాల్గొన్నారు.

## భానుడి తీవ్రతకు విలవిల లాడుతున్న జనం



**వేములవాడ,మే,2:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలో ఉదయం 8 గంటల నుండి సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండడంతో మధ్యాహ్నం అయ్యే సరికి జనం లేక రోడ్లన్నీ వెలవెలబోతున్నాయి వేడి తీవ్రతకు ఉక్కపోత తోడు అవడంతో వృద్ధులు చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అత్యవసర పనులు ఉంటే తప్ప జనం బయటకు రావడం లేదు ఎండలు దాటికి చెరువులు కుంటలు వేగంగా జలాలు అడుగంటి పోతున్నాయి భూగర్భ జలాలు పడిపోవడంతో తాగునీరు సాగునీరు ఎద్దడి ఏర్పడి పరిస్థితి కనిపిస్తుంది ప శుపక్షాదులు ఒక్కడి నీటి కోసం అల్లాడుచున్నాయి పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు వైద్యులు రిహైడ్రేషన్ బారిన పడకుండా ఓ ఆర్ ఎస్ కొబ్బరి నీళ్లు మజ్జిగ ఎక్కువ తీసుకోవాలని సూచిస్తున్నారు సాయంత్రం ఐదు గంటల వరకు బయటకు రాకపోవడమే శ్రేయష్కరమని హెచ్చరిస్తున్నారు

## వీణవంక లో జాతర ఘనంగా ఉదయ్ నందన్ రెడ్డి దర్శనం



**వీణవంక, మే 2 (ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి పున్నమి జాతర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ పవిత్ర క్షేత్రానికి రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు.వేయి సంవత్సరాల చారిత్రక ప్రాధాన్యం కలిగిన వీణవంక క్షేత్రంలో శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి, భక్తుల కోరికలను తీర్చే కల్పవృక్షంగా వెలుగొందుతున్నారు. పున్నమి జాతర ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగుతూ "గోవిందా గోవిందా" అంటూ నినాదాలు చేశారు.ఈ దివ్యమైన రథోత్సవంలో ప్రముఖ వ్యాపారవేత్త, యూప్ టీవీ & టురిటో సంస్థల ఫౌండర్ & సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి పాల్గొని స్వామివారి దర్శనం పొందారు. తమ మనసులోని మొక్కులను భక్తిశ్రద్ధలతో చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆయనను సత్కరించారు. పున్నమి జాతర బ్రహ్మోత్సవాలు మరికొన్ని రోజులు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగనున్నాయి.

# కొత్తపల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**తిమ్మాపూర్, మే 02 (ప్రజాజ్యోతి )** తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి లో శుక్రవారం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మా నకొండూరు నియోజకవర్గానికి సంబం ధించిన సమీక్ష సమావేశం జరిగింది.



ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిం చడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మేడం మా ట్లాడుతూ మహిళలు, పిల్లలు మరియు ఇతర వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా మిషన్ పోషణ, మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య కార్యక్రమా లతో పాటు వృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్లకు అందిస్తున్న సేవలను వివరించి ప్రజలకు అవగాహన కల్పిం చారు.కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రీస్కూల్ మెటీరియల్, చిన్నారుల కోసం పోషకా హార పదార్థాలు, వివిధ ప్రభుత్వ విభాగా లకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి.ఈ ప్రదర్శనలను మా నకొండూరు ఎమ్మెల్యే సందర్శించి పరి శీలించారు. వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిస్తూ సంబంధిత కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ల వద్ద ఫోటోలు దిగా రు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా అధికారులు, మండల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్ర మాన్ని ఆసక్తిగా వీక్షించారు.

## హమాలి కార్మికుడికి తీవ్ర గాయాలు

**సుల్తానాబాద్, మే 2: (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో శనివారం ప్రమాదం చోటుచేసుకుంది. లారీకి వరి ధాన్యం బస్తాలు లోడ్ చేసిన అనంతరం, బస్తాలు జారిపోకుండా తాడుతో బిగిస్తున్న సమయంలో ఒక్కసారిగా తాడు తెగిపోవడంతో ఆరుగురు హమాలి కార్మికులు లారీపై నుంచి కిందపడిపోయారు.గాయపడిన కార్మికుడికి ప్రభుత్వం నుంచి తక్షణ ఆర్థిక సాయం అందించాలని, ఐకేపీ కేంద్రాల్లో పనిచేసే ప్రతి హమాలి కార్మికుడికి భద్రతా చర్యలు కల్పించాలని డిమాండ్ చే శారు.ఈ సందర్భంగా ఐకేపీ కేంద్ర నిర్వాహకులతో కార్మికులకు కొద్ది సేపు వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. నిరసన కారణంగా వరి ధాన్యం లోడింగ్ పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఘటనపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

## కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**తంగళ్ళపల్లి మే 2 (ప్రజా జ్యోతి ) :** తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో సర్పంచ్ సిలివేరి లావణ్య చిరంజీవి గారి



ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు 100 మందికి మొలకెత్తిన విత్తనాలు (మొలకలు) మరియు మజ్జిగ ప్యాకెట్లను ఎంపీడీఓ లక్ష్మి నారాయణ చేత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మా ట్లాడుతూ కూలీలందరూ నీరు మరియు టిఫిన్ బాక్సులు తెచ్చుకో వాలని మరియు పని జరిగే ప్రదేశంలో నీరు నీడ ఏర్పాటు చేయాలని అందరూ ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తగా పని చేయాలని అన్నారు. దీనికి ఉపాధి హామీ కూలీలందరూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ,జేఈ,ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## భద్రతా లోపాలతోనే డ్రాగ్ లైన్ కేబుల్ చోరీ ?

**రామగిరి, మే 02 (ప్రజాజ్యోతి)** :రామగుండం3 ఏరియాలోని ఓసిపి1 ఉప రితల గనిలో డ్రాగ్ లైన్ యంత్రానికి సంబం ధించిన కేబుల్ లీడ్స్ చోరీ ఘటన సింగరే ణిలో భద్రతా వ్యవస్థలపై సందేహాలు రేకె త్తిస్తోంది. ఈ ఘటన బాధ్యులపై సింగరేణి యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుం టుందని ఆర్జీ3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ప్రకటించినప్పటికీ, ఇంత భారీ యంత్రం వద్ద భద్రతా పర్యవేక్షణ ఉన్న ప్పటికీ చోరీ జరగడంతో భద్రత వైఫల్యాలపై ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. పోలీస్ కేసు నమోదు చేసి, అంతర్గత విచారణ కొనసా గిస్తున్నామని అధికారులు చెబుతున్నా, బాధ్యుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉన్నదీ అనే కోణంలో కూడా పరిశీలన అవసరమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. 1986లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రారంభించిన 'పృథ్వీ భంజన్' డ్రాగ్ లైన్ యంత్రం సింగరేణి సంస్థలో కీలక పాత్ర పోషించింది. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ యంత్రం 30 ఏళ్ల జీవితకాలాన్ని మించి 33 ఏళ్లపా టు సేవలందించి, ఓబీ మట్టి తొలగింపులో ప్రధాన పాత్ర పోషించింది. 2020లో సేవల కాలం ముగియడంతో ఓసీ1 గని ఆవరణ



లోనే భద్రతా పర్యవేక్షణలో ఉంచినప్పటికీ, ఇప్పుడు అదే యంత్రంలో చోరీ జరగడం నిర్వహణ లోపాలను బయటపెడుతోంది. ఇటీవల మోటార్, జనరేటర్ మధ్య కనెక్ష న్ ఇచ్చే కేబుల్ లీడ్స్ అపహరణకు గురైన విషయం బయటకు రావడంతో, కొన్ని వా ర్తాపత్రికల్లో దాని విలువ రూ.1.30 కోట్లు అని ప్రచారం జరిగింది. అయితే ఈ అంచ నాలను జీఎం ఖండిస్తూ, అవి స్క్రాప్ కేబుల్స్ కావడంతో వాస్తవ విలువ తక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఘటనతో గనుల్లో భద్రతా వ్యవస్థల పటిష్టత, పాత యంత్రాల సంరక్షణ, పర్యవేక్షణ విధానా లపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందనే వ్యక్తమవుతోంది. విచారణ ఫలితాలు వెలు వడిన తర్వాతే అసలు నిజాలు బయటపడే అవకాశం ఉంది.

# విద్యుత్ కొత్త సర్వీసులపై సరళమైన ఛార్జీల విధానం

**పెద్దపల్లి ప్రతినిధి, మే 3 ప్రజా జ్యోతి;** విద్యుత్ వినియోగదారులకు మరింత సౌలభ్యం, పారదర్శకత కల్పించేందు కు కొత్త సర్వీసుల కోసం సర్వీస్ లైన్ ఛార్జీల (SLC) విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు పెద్దపల్లి సూపరింటె డింగ్ ఇంజనీర్ వి. గంగాధర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి జారీ చేసిన రెగ్యులేషన్ నం.1 ఆఫ్ 2026 మేరకు ఈ నిర్ణయం తీసు కున్నట్లు వెల్లడించారు.కొత్తగా తీసుకునే LT కనెక్షన్లు మరియు అదనపు లోడ్‌లకు సంబంధించి ఛార్జీలను సరళంగా, ఏకరీ తిగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. లోడ్ ఆధారంగా మాత్రమే ఛార్జీలు విధించడం వల్ల స్థల పరిశీలన అవసరం లేకుండా త్వరితగతిన కనెక్షన్లు అందించవచ్చని తెలిపారు..

**ఛార్జీల ముఖ్యాంశాలు:**

20 కిలోవాట్ వరకు డెవలప్‌మెంట్ ఛార్జీలు మరియు సర్వీస్ లైన్ ఛార్జీలు వర్తి స్తాయి. 20 కిలోవాట్ పైగా కేవలం సర్వీస్ లైన్ ఛార్జీలు మాత్రమే వసూలు చేస్తారు.

**కేటగిరీల వారీగా ఛార్జీలు:**

గృహ వినియోగదారులకు 1 కిలోవాట్ వరకు ₹500గా ఉండగా, 1-5 కిలోవాట్ వరకు అదనంగా ప్రతి కిలోవాట్‌కు ₹600 చొప్పున వసూలు చేస్తారు. 5-20 కిలోవాట్ వరకు ₹2900తో పాటు ప్రతి కి లోవాట్‌కు ₹1500, 20 కిలోవాట్ పైగా ప్రతి కిలోవాట్‌కు ₹10,000 చెల్లించాలి. కమర్షియల్ వినియోగదారులకు 1 కిలోవాట్ వరకు ₹1000, 1-5 కిలోవాట్ వరకు ప్రతి కిలోవాట్‌కు ₹1200, 5-20 కిలోవాట్ వరకు ₹5800తో పాటు ప్రతి కి లోవాట్‌కు ₹2000, 20 కిలోవాట్ పైగా ప్రతి కిలోవాట్‌కు ₹10,000గా నిర్ణయిం చారు.ఇండస్ట్రీలకు 20 కిలోవాట్ వరకు ప్రతి కిలోవాట్‌కు ₹4000, అంతకు మించి ₹10,000 వసూలు చేస్తారు.

**రైతులకు ప్రయోజనం:**

రైతులకు ఈ విధానం మరింత అను కూలంగా ఉంటుందని, 1 కిలోవాట్‌కు ₹1000 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. 5 హెచ్‌పీ మోటార్‌కు సుమారు 4 కిలోవాట్లు అవసరమవుతాయని, సుమారు ₹9150 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**ప్రత్యేక నిబంధనలు:**



అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ కాం ప్లెక్స్‌లు, మల్టీ స్టోరీ భవనాలకు మొత్తం కాంట్రాక్ట్ లోడ్ ఆధారంగా ఛార్జీలు విధిస్తారు. ట్రా న్స్‌ఫార్మర్ ఏర్పాటు బాధ్యత విద్యుత్ సం స్థదేనని, దాని ఖర్చు వినియోగదారులపై భారం ఉండదని తెలిపారు. 1 కిలోమీట ర్‌కు మించిన లైన్ ఎక్స్‌టెన్షన్, తాత్కా లిక సరఫరా (కేటగిరి VIII), లేఅవుట్ ఎలక్ట్రిఫికేషన్, అండర్ గ్రౌండ్ కేబుల్‌కు ఈ యూనిఫామ్ ఛార్జీలు వర్తించవని తె లిపారు.ఈ కొత్త విధానం ద్వారా విద్యుత్ కనెక్షన్ పొందడం సులభం, మారుతుం దని, ప్రజలకు ఉపయోగపడుతుందని ఎస్ఈ వి. గంగాధర్ తెలిపారు

## సుర్రుమంటున్నా సూరీడు..

**కొనరావుపేట, మే.02(-ప్రజా జ్యోతి)**సుర్రుమం టున్నాడు.సూరీడు బగ్గు మంటున్న భానుడు ఉదయం 9 దాటిందంటే చాలు ఎండమండిపోతోం ది. జనం ఇంటి నుండి



కాలు బయట పెట్టాలంటనే భయపడిపోదుతున్నారు. గత నాలుగైదు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో అత్యవ సరమైతే తప్పా బయటకి వెళ్లరాదని, ఇంటిపట్టునే ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మూడురోజులుగా గరిష్ట ఉష్ణోగ్రత 42 డిగ్రీల సెల్సియస్ దాటడంతో జనం ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. రానున్న మరో మూడురోజులు ఉష్ణో గ్రతలు మరింత తీవ్రతమయ్యే అవకాశాలు: వడగాలుల ప్రభావంతో అనారోగ్యాలబారిన పడుతున్నారు.

**ఎండ వేడిమికి కూలీల గోస.**

ఉదయం 9 నుంచే ఎండ దంచి కొడుతుండగా.. మధ్యాహ్నం 12 గంటల తర్వాత రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నా యి. సాయంత్రం 6 గంటల తర్వాతగానీ బయటకు వెళ్లొ ద్దంటూ వైద్యుల సూచన.

**జోరుగా శీతల పానీయాల వ్యాపారం**

ఎండవేడిమి నుంచి ఉపశమనం కోసం ప్రజలు శీతలపానీ యాలను ఆశ్రయిస్తున్నారు. రోడ్డుగుండా శీతల పానీయాల తోపుడుబండ్లు, కర్బూజా, తాటి ముంజలు, పాలపండ్లు, కొబ్బరి దుకాణాలు వెలిశాయి.

**ఆరోగ్య జాగ్రత్తలు అవసరం**

వేసవికాలంలో ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి తగు వైద్య సలహాలను పాటించాలి. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, ఓఆర్ఎస్ సీడ్స్, సబ్జాగింజలు కలిపిన నీటిని తాగాలి. కెఫీన్ (టీ. కాఫీ), ఆల్కహాల్, శీతల పానీయాలను తగ్గించాలి.

**ఎండాకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

ఆరుబయట పనిచేసేవారు తరచూ నీళ్లు తాగాలి. ఆత్యవసర మైతే తప్పా బయటికి వెళ్లకూడదు. ప్రయాణాలను వాయిదా వేసుకోవాలి, ఎండలోకి వెళ్లేవారు గొడుగు, టోపీ కళ్లజోడు ధరించాలి. ముఖానికి టవల్ లేదా కర్చీఫ్ చుట్టుకోవాలి. తరచూ నీళ్లు లేదా పండ్ల రసాలు తీసుకోవాలి, త్వరగా జీ ర్ణమయ్యే తేలికపాటి ఆహారం. అందుబాటు ధరలో ఉండే సీజనల్ పండ్లను తినాలి. వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. నిమ్మరసంలో ఉప్పు, చక్కెర కలిపి తాగాలి. ఎక్కువ వేడిగాలిలో తేమ ఎక్కువగా ఉన్న సమయంలో పనులు తగ్గించుకోవాలి.

## ఇందిరమ్మ కాలనీ లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**తంగళ్ళపల్లి 2(ప్రజా జ్యోతి)**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ కాలనీ లో టీబీ ముక్త్



భారత్ అభియాన్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత ఆదేశాల మేర కు,స్థానిక వైద్యాధికారి డాక్టర్ స్నేహ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. సర్పంచ్ రచన సహకారంతో మండలం లోని హైరిస్క్ గ్రామాల్లోని ప్రజల కోసం మొబైల్ ఎక్స్‌రే వాహనం ద్వారా పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా దీర్ఘకాలిక దగ్గు,జ్వరం వంటి లక్షణాలతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఎక్సరే తీసి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్ ,జేత్య ఎక్స్‌రే టెక్నీషి యన్ బాలు మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# సెన్సస్ 2027 విజయవంతానికి సమన్వయంతో ముందుకు సాగాలి

****స్వీయ గణన 2027 పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్***



**పెద్దపల్లి ప్రతినిధి, మే 02 ప్రజా జ్యోతి;** జిల్లాలో సెన్సస్ 2027 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) జె. అరుణ శ్రీ, డీసీపీ రామ్ రెడ్డి తో కలిసి సెన్సస్ 2027 పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 1881 సంవత్సరం నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జనగణన నిర్వహిస్తున్నామని, కోవిడ్ కారణంగా ఆలస్యమైనప్పటికీ ఇప్పుడు 16వ జనగణన చేపడుతున్నామని తెలిపారు. సర్వేలకు భిన్నంగా సెన్సస్ చట్టబద్ధ ప్రక్రియ అని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలు ఇవ్వాలని, ఎవరూ సమాచారం దాచకూడదని స్పష్టం చేశారు.

జనగణనను రెండు దశల్లో నిర్వహిస్తామని తెలిపారు. మే 11 నుండి జూన్ 9 వరకు మొదటి దశగా హౌస్ లిస్టింగ్ చేపట్టి ఇళ్లకు సంబంధించిన 33 ప్రశ్నలపై వివరాలు సేకరిస్తామని చెప్పారు. నీటి కనెక్షన్, మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్, ఫోన్, ఇంటర్నెట్, ఆహార ధాన్యాల వినియోగం వంటి అంశాలను నమోదు చేస్తారని తెలిపారు. జిల్లాలో మొత్తం 1548 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించగా, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, 800 మంది జనాభా ఉంటుందని పేర్కొన్నారు.రెండో దశగా 2027 ఫిబ్రవరిమార్చి నెలల్లో జనాభా గణన నిర్వహిస్తామని తెలిపారు. మొత్తం ప్రక్రియ డిజిటల్ విధానంలో జరుగుతుందని, డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని స్పష్టం చేశారు.

ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించామని, se.census.gov.in వెబ్‌సైట్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. నమోదు అనంతరం 11 అంకెల ప్రత్యేక నంబర్ వస్తుందని, ఆ నంబర్‌ను ఎన్యుమరేటర్‌కు ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు స్వీయ గణనపై స్పందన చాలా తక్కువగా ఉందని, సుమారు 10 వేల మంది ఉద్యోగులు ఉన్నప్పటికీ కేవలం 1500 నమోదులు మాత్రమే జరిగాయని తెలిపారు. ఇది ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ఉద్యోగులు తక్షణమే స్వీయ గణన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్టీపీసీ, కేశోరం, ఆర్ఎఫ్‌సీఎల్, సింగరేణి సంస్థలలో 100 శాతం స్వీయ గణన పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.. ప్రతి గ్రామంలో కనీసం 100 కుటుంబాలు, మున్సిపాలిటీల్లో ప్రతి వార్డులో కనీసం 100 కుటుంబాలు స్వీయ గణన చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.సివిల్ సప్లైస్ అధికారులు రేషన్ డీలర్ల ద్వారా, డీఆర్డీఓ అధికారులు స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రతి సంఘంలో కనీసం 3 మంది నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ ఫీల్డ్ సిబ్బంది, వ్యవసాయ శాఖ ఏఈఓలు రైతు వేదికల ద్వారా అవగాహన కల్పించి కనీసం 15 మంది నమోదు చేయించాలని సూచించారు. కాలేజీ విద్యార్థులు కూడా స్వీయ గణనలో పాల్గొనేలా

# అర్హులందరికీ ప్రభుత్వ పథ కాలు అమలు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్




**వేములవాడ,మే,2:ప్రజాజ్యోతి.** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద వేములవాడలో నియోజకవర్గ స్థాయి సభ శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వీడియో పాటను ప్రదర్శించారు.జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పనులపై ప్రత్యేకంగా రూపొందించిన వీడియోను ప్రదర్శించారు.నేతన్నలకు భరోసా కింద రూ. 4,06,500, కళ్యాణ లక్ష్మి చెక్కులు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల బాధ్యులకు శానిటరీ నాప్కిన్స్ ఇన్సీనేటర్స్, దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. ఆయా సభల్లో గ్రామంలోని సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని, వారందరికీ అభినందనలు తెలియజేశారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించామని, సుమారు 10 వేల కోట్ల రూపాయలు మహిళలకు ఆదా అయ్యాయని తెలిపారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నం బియ్యం పంపిణీ, ఆరోగ్య శ్రీ రూ.10 లక్షల పెంపు, రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. మహిళా సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నామని పేర్కొన్నారు. విద్య , వైద్య సేవలకు రాష్ట్రంలో పెద్ద పీట వేస్తున్నదని, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్రంలో స్పోర్ట్స్, స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో గంజాయి రహిత మల్కపేట రిజర్వాయర్ మిగతా పనులు పూర్తి చేస్తామని, మిడ్ మానేరు ముంపు గ్రామాల వాసుల సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రుద్రంగికి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు అయిందని తెలిపారు. జిల్లాలో రూ.1000 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన *ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక* కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన ్12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసం చేయాలని, ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు. చదివే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పిల్లలకు తినడం, ఆడుకోవడం ఇతర అంశాల్లో రాణిస్తారని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని, ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తారని తెలిపారు.

***వేములవాడ నియోజకవర్గంలో వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలు***

రైతు భరోసా 67, 810 మంది రైతులకు 162 కోట్ల 74 లక్షలు, రైతు ఋణ మాఫీ 18,488 మందికి 369 కోట్ల 76 లక్షలు, ఇందిరమ్మ ఇండ్లు 2907 ఇండ్లు మంజూరు చేయగా, వివిధ దశల్లో ఉన్న ఇండ్లకు రూ. 146 కోట్ల 51 లక్షలు, మహాలక్ష్మి ఉచిత బస్సు కింద 2 కోట్ల జీరో టికెట్ల పై రూ.80 కోట్లు ఆదా చేసుకున్నారు. మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ 58,314 సిలిండర్లు రూ. 500 లకే పంపిణీ చేయగా, రూ. 2 కోట్ల 91 లక్షలు ఆదా అయ్యాయి. 56,091 మందికి గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్ సరఫరా అవుతుంది. 2 వేల మంది రైతులు సన్న వడ్లు సాగు చేయగా, 500 బోనస్ కింద రూ. 6 కోట్ల 64 లక్షలు అందించారు. వివిధ రకాల పెన్షన్లు 41, 561 మంది పొందుతున్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కింద రూ. 45 కోట్ల 80 లక్షలు అందించారు. నూతన రేషన్ కార్డులు 15, 388 మందికి మంజూరు చేశారు. 69,713 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశామని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలుకుల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

### పదోవ ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందించిన

# జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే




**తంగళ్ళపల్లి మే 2 (ప్రజాజ్యోతి)** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ తంగళ్ళపల్లి మరియు ప్రగతి విద్యాలయం విద్యానగర్ సిరిసిల్లలో చదువుతున్నటువంటి విద్యార్థులు పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఎల్ ప్రదీప్ 577 ఈ సంజన 570 సాధించినటువంటి విద్యార్థుల్ని రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మహేష్ బి గీతే విద్యార్థుల్ని సన్మానించడం జరిగింది. విద్యార్థులకు సూచనలు ఇస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని లక్ష్యం సాధించేంత వరకు నిరంతరము ఇష్టంగా చదవాలని చదివితే విజయం దక్కుతుందని ఓడిపోతే అనుభవం గుణపాఠం నేర్పుతుందని అన్నారు. ఈ విజయానికి సహకరించిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు పాఠశాల మేనేజ్మెంట్ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏం.శ్రీనివాస్ యాదవ్,మనోహర్ మరియు ప్రగతి విద్యాలయ అకాడమీకి ఇన్చార్జి సాయి ప్రియ పాల్గొన్నారు.

### ప్రభుత్వం యధావిధిగా ఫీజు రీయింబర్స్మెంట్

# యాజమాన్యా లకే చెల్లించాలి

**వేములవాడ,మే,2:ప్రజాజ్యోతి.** ప్రభుత్వం జీవో 7 తో బంగారు భవిష్యత్తుకు ఆటంకాలు కల్గు నని విద్యార్థులు,ఆర్థిక నిర్వహణలో స్థిరత్వం తగ్గి,అనిశ్చితి పె రుగుతొందన్నఆందోళనలోయాజమాన్యాలుసర్కార్కొత్తవిధానంతోవిద్యార్థుల ఖాతాలో డబ్బులు జమసర్కార్ నిర్ణీతగడువులోజమ చేయకున్నను,సాంకేతిక లోపాలు ఏర్పడినను విద్యార్థులకు నష్టం రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకంవిధానంలోరాష్ట్రప్రభుత్వం కీలక మార్పులు చేస్తూ,జీవో నెంబర్ 7నువిడుదలచేయడంజరిగిందని,ఈ జీవో ద్వార ఎస్సీ, ఎస్టీ, బీసీమైనార్టీ,దివ్యంగులుఅర్హులకున్నట్లుగా,ప్రభుత్వం విద్యార్థుల పేరిట జమ చేసిన డబ్బులను విద్యార్థులే సంబంధితకాలేజీలకు ఫీజుగాచెల్లింభుత్వ నిర్ణయం ప్ర వ్యతిరేకిస్తున్నారని,అలాగే ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించవస్తుం దని నరేందర్ అన్నారుపేదమధ్యతరగతిబలహీనవర్గాలు హరిజన గిరిజన దివ్యంగులా విద్యార్థులుకుచాలనష్టంజరుగుతుంది విద్యార్థుల తల్లి తండ్రులు కు "భరోసా"కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పొలాస నరేందర్ కోరారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు కి ఇంటర్వ్యూలు

**మంథని, మే 02** (ప్రజాజ్యోతి): మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక కోసం శనివారం ఇంటర్యూ లు నిర్వహించారు. మొత్తం 20 యూనిట్ల లో పాడి పశువులు 5 యూనిట్స్, సోలార్ పంప్ సెట్ 1, ఈవీ టూ వీలర్స్ 5, ఈవీ త్రీ వీలర్స్ 5 యూనిట్స్ లకు 120 మంది అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో 98 మంది ఇంటర్వ్యూ కు హాజరయ్యారు. ఎంపీడీవో కంకణాల శ్రీజ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్యూల్లో సంబంధిత బ్యాంక్ మేనేజర్లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం భక్తజన సంద్రమైన పురవీధులు



**తంగళ్లపల్లి మే 2 (ప్రజాజ్యోతి)**
తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం నిర్వహించిన దివ్య రథోత్సవం అంగరంగ వైభవంగా, కనుల పండుగగా సాగింది. పోటీపడి రథాన్ని లాగిన భక్తులు ఉదయం నాలుగు గంటలకే స్వామివారు రుక్మిణి, సత్యభామలతో కలిసి అలంకృత రథంపై కొలువుదీరారు. ఆలయం నుండి ప్రారంభమైన ఈ రథయాత్ర దాదాపు గంటన్నర పాటు గ్రామ పురవీధుల్లో అత్యంత కోలాహలంగా కొనసాగింది. "గోవిందా.. గోవిందా.." అనే నామస్మరణతో మారుమోగుతుండగా, చిన్న పెద్ద అనే తేడా లేకుండా భక్తులు స్వామివారి రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. మహిళల కోలాటాలు, ఆధ్యాత్మిక గీతాలు మరియు ఆటపాటలు ఈ ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఆలయ విశిష్టతలు: భక్తులను మురిపించే 'మీసాల' వేణుగోపాలుడు ఈ ఆలయానికి ఉన్న కొన్ని ప్రత్యేకతలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి: విలక్షణ రూపం: సాధారణంగా సుకుమారంగా కనిపించే వేణుగోపాలస్వామి, ఇక్కడ 'కోర మీసాలతో' గంభీరంగా దర్శనమివ్వడం అత్యంత అరుదైన విషయం. రెండు శతాబ్దాల అఖండ దీపం: ఆలయ ప్రతిష్ఠ జరిగిన నాటి నుండి, అంటే సుమారు 200 సంవత్సరాలుగా గర్భాలయంలోని 'అఖండ నంద దీపం' నిర్విరామంగా వెలుగుతూనే ఉండటం ఇక్కడి ఆధ్యాత్మిక శక్తికి నిదర్శనం.కార్యసిద్ధి క్షేత్రం: ఆలయ ఆవరణలోని పంచవృక్షాల (జమ్మి, రావి, వేప, కృష్ణతులసి, మారేడు) చుట్టూ భక్తితో 21 రోజులు ప్రదక్షిణలు చేస్తే సంతాన ప్రాప్తి మరియు వివాహ కార్యసిద్ధి తప్పక జరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.పాల్గొన్న ప్రముఖులు ఈ రథోత్సవ వేడుకలో ప్రధాన అర్చకులు శ్రీ అమరవాది వేణుమనోహరచారి, గ్రామ సర్పంచ్ పొన్నం లక్ష్మన్, ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని రక్తంతో లేఖ



**జమ్మికుంట, మే2 ( ప్రజాజ్యోతి ):**హుజురాబాద్ డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తన రక్తం తో తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ లేఖ రాశారు.. డంపింగ్ యార్డ్ వల్ల దుర్వాసన, గాలి కాలుష్యం, భూగర్భ జలాల కలుషితం, తాగునీటి సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. అంటువ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు



## మెరిట్ విద్యార్థి సన్మానం చేసిన కౌన్సిలర్

**వేములవాడ,మే,2:ప్రజాజ్యోతి.**వేములవాడ పట్టణం లోని 5 వార్డ్ నాంపల్లి (బొజ్జపల్లి) చెందిన మహమ్మద్ సిద్ధిక్ ఎస్సార్ ప్రైమ్ కురిక్యాల బ్రాంచ్ స్కూల్లో పదవ తరగతి చదివి 600/579 మార్కులు సాధించి స్కూల్లో మొట్ట మొదటి ర్యాంకు అలాగేగంగాధర మండల టాపర్గాసాధించినందున సిద్ధిక్ ను ఐదవ వార్డ్ కౌన్సిలర్ లావణ్య వాసాల శ్రీనివాస్ ఘనం గా సన్మానించినారు ఇట్టి కార్యక్ర మంలో యువకులు వార్డ్ పెద్దలు గ్రామస్తులు అందరూ పాల్గొని ఘ నంగా సన్మానించడం జరిగింది.

## శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో బొల్లి స్వామి

**హైదరాబాద్,మే 2(ప్రజా జ్యోతి న్యూస్):**హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించిన కాంగ్రెస్ సేవాదళ్ శిక్షణ శిబిరం చివరి రోజు కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొల్లి స్వామి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దల జితేందర్ అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు లాలు జీ దేశాయి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ పోషించిన పాత్రను వారు వివరించారు. మహాత్మా గాంధీ,జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ లాంటి నేతలు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రజలను ఏకం చేసి స్వాతంత్ర్యం సాధించారని గుర్తుచేశారు. ఉప్పు సత్యాగ్రహం,స్వదేశీ ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మండలం నుండి చొప్పదండి మల్లేశం,సంగేమ్ రాజకుమార్,చొప్పదండి సతీష్,ఇంజపురి కుమార్ తదితర సేవాదళ్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌టీఈ అమలు చేయకపోతే నిరాహార దీక్ష



**ధర్మారం,మే02(ప్రజా జ్యోతి న్యూస్):**ప్రైవేట్ పాఠశాలల్లో విద్య హక్కు చట్టం అమలు విషయంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని, ఇకనైనా కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సుంచు మల్లేశం ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల సుప్రీంకోర్టు ఆర్‌టీఈ చట్టంపై ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.విద్య హక్కు చట్టం 2009 ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, అనేక పాఠశాలలు ఈ నిబంధనలను పాటించడంలేదని మల్లేశం ఆరోపించారు.ప్రభుత్వం ఎంపిక చేసిన విద్యార్థులను కూడా చేర్చుకునేందుకు నిరాకరిస్తున్నారని,దీని పై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోవడం విచారకరమన్నారు.సమాజంలో సమానత్వం పెంపొందించాలంటే పేద, ధనికుల పిల్లలు ఒకే వేదికపై చదువుకోవాల్సిన అవసరం ఉందని,ఇది కేవలం సంక్షేమ కార్యక్రమం కాకుండా రాజ్యాంగబద్ధ హక్కు అని ఆయన పేర్కొన్నారు.ఆర్‌టీఈ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ, లేకపోతే జూన్ నెలలో నిరాహార దీక్షకు దిగుతానని సుంచు మల్లేశం హెచ్చరించారు.

# శ్రమశక్తి అవార్డు అందుకున్న ఆకునూరి బాలంకుస్.

**కాల్వ శ్రీరాంపూర్ మే 2(ప్రజా జ్యోతి)**
పెద్దపల్లి జిల్లా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్ గా పనిచేస్తున్న గోదావరిఖని సింగరేణి ఉద్యోగి ఆకునూరి బాలంకూ సు కు.శ్రమశక్తి అవార్డును .హైదరాబాద్ రవీంద్రభారతిలో .కార్మిక గనుల శాఖ మంత్రి .డాక్టర్ .జి. వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా. శ్రమశక్తి అవార్డును అందుకున్నారు .ఈ అవార్డుకు సహకరించిన. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూర్ మధు. మైస రాజేష్. ఆయన కృతజ్ఞతలు తెలిపారు .ఈ అవార్డు రావడం పట్ల. ఆలిండి యాఅంబేద్కర్ సంఘం .సింగరేణి .ఎస్సీ .ఎస్టీ. ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు. గంగారపు లింగమూర్తి. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఆరేపల్లి రామచందర్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు. ప్రవీణ్ కుమార్. డిప్యూటీ సెక్రటరీ బడికెల కృష్ణ .జిల్లా కన్వీనర్ లంక సదయ్య లు. కాల్వ శ్రీరాంపూర్ మండల కన్వీన రూ. దుర్గం మల్లేష0.హర్షం వ్యక్తం చేశారు.



## అగ్ని ప్రమాదంలో.. వరి దగ్ధం



**ఇల్లందకుంట మే 2 (ప్రజాజ్యోతి):**
ఇల్లందకుంట మండలంలోని బూజునూర్ గ్రామంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుని రైతుకు భారీ నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన సరిగొమ్ముల రాములు వరి పొలంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి సుమారు 10 నుంచి 15 గుంటల వరి పంట పూర్తిగా దగ్ధమైంది.ప్రమాదం ఎలా జరిగిందో ఇంకా స్పష్టత లేకపోగా, ఎవరైనా కావాలనే నిప్పు పెట్టారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనతో రైతు రాములు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు .ఈ అగ్ని ప్రమాదంలో దాదాపు రూ.30 వేల మేర నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అందించాలని, వ్యవసాయ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి నష్టం అంచనా వేసి తగిన సహాయం చేయాలని బాధిత రైతు విజ్ఞప్తి చేశారు.

## మోటర్ సైకిల్స్ దొంగ రిమాండ్



**వేములవాడ,మే,2,ప్రజాజ్యోతి.**వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడిముంజ గ్రామంలో ఇటీవల జరిగిన వాహన చోరీ కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తినిఅదుపులోకి తీసుకుని విచారించగా, అతను వాహన చోరీలకు పాల్పడినట్టు ఒప్పుకున్నాడు.నిందితుని వివరాలు:దామ పవన్అలియాస్,పవన్ కళ్యాణ్, నివాసం: గోదావరిఖని.నిందితుడి వద్ద నుండి మొత్తం 3 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసు కుని, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. వేములవాడ టౌన్ పోలీసులుప్రజలు తమ వాహనాలను సుర క్షిత ప్రదేశాల్లో నిల్వ ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తులు కని పించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## బదిలీపై వెళ్ళిన కమిషనర్ కు వీడ్కోలు

**జమ్మికుంట, మే2 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మున్సిపాలిటీ 2సంవత్సరాలుగా అభివృద్ధి పథంలో నడిపిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ను అధికారులు, సిబ్బంది శాలువాలతో సత్కరించి, వీడ్కోలు పలికారు. కమిషనర్ మహమ్మద్ అయాజ్ గత రెండు సంవత్సరాల కాలంలో జమ్మికుంట పట్టణాన్ని అన్ని రంగాలలో ముందుంచి జమ్మికుంట పట్టణ పేరును రాష్ట్రంలో పరిచయం చేసిన వ్యక్తి అని మున్సిపల్ అధికారులు కొనియాడారు. పట్టణంలో ఇంటి పన్ను వసూళ్లలో రెండు పర్యాయాలు రాష్ట్ర స్థాయిలో మొదటి వరుసలో నిలిపిన వ్యక్తి అని వారు అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జె. ఏ. వో రాజశేఖర్ రెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్ లతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మే 4 నుంచి 9 వరకు వ్యవసాయ వారోత్సవాలను నిర్వహించాలి

***రైతు వేదికల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి***

***వ్యవసాయ వారోత్సవాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, మే 02 ప్రజా జ్యోతి;**

మే 4 నుంచి 9 వరకు నిర్వహించే వ్యవసాయ వారోత్సవాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ)లో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.

ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,* మే 4 నుంచి మే 9 వరకు వ్యవసాయ వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

మే 4న జిల్లాలోని ప్రతి రైతు వేదికలో రైతులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

రైతు వేదికల్లో సహజ వ్యవసాయం, నానో యూరియా వినియోగం, మట్టి పరీక్షలు, వివిధ పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. మట్టి సారం పెంపు కోసం మట్టిపరీక్షల ఆధారంగా సరైన సమయం - సరైన పరిమాణంలో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని, అధిక ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించాలని సూచించారు.

మే 5న ఉద్యానవన పంటల ప్రోత్సాహం, ఆయిల్ పామ్ సాగు విస్తరణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ప్రస్తుతం ఉన్న సుమారు 3 లక్షల ఎకరాల సాగును 12 లక్షల ఎకరాలకు విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

సహకార సంఘాలు, మార్కెటింగ్ కమిటీలు రైతులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేలా ప్రణాళికలు రూపొందించాలని, భవిష్యత్ నిల్వ సదుపాయాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.పీఎం కుసుమ్ పథకం అమలుపై రైతులకు అవగాహన కల్పించాలని, టీజీ రెడ్కో ద్వారా ఈ పథకం అమలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, రైతు సంక్షేమ కార్యక్రమాల వివరాలను విస్తృతంగా వివరించాలని సూచించారు. జిల్లాలో ఎక్కువ సంఖ్యలో రైతులను ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు.అలాగే మే 4న ప్రారంభించనున్న టీజీ ఆర్గానిక్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించి, దాని వినియోగంపై మార్గదర్శనం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి పార్టీ 4వ ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ




**జమ్మికుంట,మే 02 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ జన సమితి పార్టీ 4వ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు పిలుపునిచ్చారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో ప్లీనరీకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముక్కెర రాజు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో నిత్యం పోరాడుతున్న ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ రథసారధి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి ప్రజాపక్షాన నిలుస్తోందని ఆయన గుర్తు చేశారు. ధన ప్రవాహంతో సంబంధం లేని నైతిక రాజకీయాల కోసం టీజేఎస్ కృషి చేస్తోందని ముక్కెర రాజు పేర్కొన్నారు. "కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ వంటి మహనీయులు ఆశించిన తెలంగాణ పునర్నిర్మాణమే మా లక్ష్యం. ఆ దిశగా అడుగులు వేస్తూ, పారదర్శకమైన పాలన కోసం ప్రజలను చైతన్యపరుస్తున్నాం" అని ఆయన వివరించారు.ఈ నెల 12వ తేదీన నిర్వహించతలపెట్టిన 4వ రాష్ట్ర ప్లీనరీ సమావేశానికి కరీంనగర్ జిల్లా నుంచి కార్యకర్తలు, నాయకులు మరియు మేధావులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

ఈ ప్లీనరీ ద్వారా పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కర్రె సతీష్ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్, నాయకులు సాయి మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు చేసిన అమ్మ ఫౌండేషన్

**వీణవంక, మే 2(ప్రజాజ్యోతి )** వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం గ్రామస్తులకు 100 మజ్జిగ పాకెట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోనెల సమ్మన్న ముదిరాజ్, ముద్దసాని విద్యాసాగర్, మండల ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు పల్లెర్ల కిరణ్ గుప్తా, జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి దూలం సమ్మయ్య గౌడ్, 9వ వార్డ్ సభ్యుడు గంధం ప్రశాంత్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.





## విజయవంతంగా ముగిసిన సూపర్‌సమ్మర్ క్యాంప్

**మంథని, మే 02 (ప్రజాజ్యోతి):** మంథని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) లో టీ ఫైబర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 27నుండి ప్రారంభమైన సూపర్ సమ్మర్ క్యాంపు శనివారం సర్టిఫికెట్స్ ప్రధానంతో ముగిసింది. గత వారం నుండి పాఠశాలలో 70 మంది విద్యార్థులకు రెండు బ్యాచ్ ల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ను ఎలా వినియోగించుకోవాలి, రోబోటిక్స్ తయారీ, ప్రోగ్రామింగ్, సెన్సార్ లాంటి వివిధ అంశాలపై టి ఫైబర్ ప్రతినిధులు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని టి ఫైబర్ ప్రతినిధులు తెలియజేశారు. విద్యార్థులకు వేసవి కాలంలో ఈ శిక్షణను ఏర్పాటు చేసినందుకు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుదాడి సుమలత, టీ ఫైబర్, సూపర్ టీచర్ ప్రతినిధులు రాహుల్, వరుణ్, ధీరజ్, రామస్వామి, రమ్య, ఝాన్సీ, మనోజ్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన పాల్గొన్నారు




## వీణవంకలో బ్రహ్మోత్సవాలు స్వామివారిని దర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**వీణవంక, మే 2(ప్రజాజ్యోతి )** వీణవంక మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నందుకు ఆలయ నిర్వాహకులు, భక్తులను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.